# సరిహద్దు నుంచే బీఆర్ఎస్ విజయ పరంపర

- అందుబాటులో ఉండే నాయకుడు కావాలా.. లేదా అనేది ప్రజలే తెల్చుకోవాలి
- ఉత్తం, వేనేపల్లి చీకటి ఒప్పందం బట్టబయలు
- నమస్తే తెలంగాణతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడ, నవంబర్ 27 : 18ఏండ్లుగా నియోజకవర్గ ప్రజలతో తనకు అవినాభావ సంబంధం ఉందని.. కష్టనష్టాల్లో భాగస్వామ్యం అయ్యానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. అవకాశం ఉన్నంత మేరకు చేతనైనంత సాయం చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందానని పేర్కొన్నారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలో అత్యధిక మెజార్టీతో నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించి సరిహద్దు నుంచే బీఆర్ఎస్ విజయపరంపర కొనసాగుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ప్రత్యేకంగా నమస్తే తెలంగాణతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆయన మాటల్లోనే.. 18ఏండ్లుగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న నాయకుడు కావాలో... టూరిస్టులా వచ్చే వెళ్లే నాయకురాలు కావాలో ప్రజలే తేల్చుకోవాలి. ప్రజల మద్దతు కోల్పోయి చేసేది లేక డబ్బు సంచులతో ఓట్లను కొనుగోలు చేసేందుకు జరుగుతున్న కుతంత్రాన్ని ప్రజలు తిప్పికొట్టాలి. మూడున్నర దశాబ్దాలుగా చీకటి ఒప్పందంతో కోదాడ తమ పట్టా భూమిలా గెలిచినా, ఓడినా మనమిద్దరమేనని మూడో వ్యక్తిని వస్తే ఓడించడమేనని ప్రత్యక్షంగా నిరూపించిన నేతల ద్వయానికి ఈ ఎన్నికల్లో ప్రజల నుంచి చీత్కారం తప్పదు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు తనకు ఉన్నాయి. నియోజకవర్గంలోని 2.41లక్షల ఓటర్లలో 1.40లక్షల మంది సంక్షేమ పథకాల లబ్ధిదారులు సీఎం కేసీఆర్ రుణం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నరు. జనాభాలో 80శాతం ప్రతినిధిగా నేను ఎన్నికల బరిలో నిలుస్తున్నందున.. నాపై చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. 2018లో గెలిచిన నాటి నుంచి రూ.2400కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసినందున మరోసారి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్, నవంబర్ 27 : బీఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని 8వ వార్డు బీఆర్ఎస్ నాయకుడు పత్తిపాక జనార్దన్ ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కోదాడలో 50వేల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏడుకొండలు, సీతారామకృష్ణ, ధనలక్ష్మి, ప్రసాద్, నర్సింహారావు, రాము, రవి, బాబూరావు, గోపిరాజు, సాయి, కోటయ్య పాల్గొన్నారు.

### గణపవరంలో చేరికలు

కోదాడ రూరల్ : బీఆర్ఎస్ నాయకుడు పొట్ట కిరణ్ సమక్షంలో మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన పలు కాంగ్రెస్ పార్టీ కుటుంబాల వారు సోమవారం గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్ట విజయశ్రీ, బీఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గడగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

మునగాల, నవంబర్ 27 : మండలంలోని కొక్కిరేణి, నారాయణగూడెం, కోదండరామాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బుచ్చమ్మ, రమేశ్, ఉప సర్పంచ్ సుంకి రామిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మోతె : తుమ్మగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

మోతె : మండలంలోని తుమ్మగూడెంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని తుమ్మగూడెంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, బోనగిరి ఉపేందర్, మేకల గంగరాజు, ఖలీల్ అహ్మద్, దున్నా సుధాకర్, వీరబాబు, వెంకటేశ్, ధనయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

## ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు దళితుల సంపూర్ణ మద్దతు

- టీఎస్ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

కోదాడటౌన్, నవంబర్ 27 : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని టీఎస్ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు తెలిపారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రమేర్పడ్డాక మొట్టమొదటి శాసనసభ సమావేశాల్లోనే సీఎం కేసీఆర్ ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకం ప్రవేశపెట్టారని కొనియాడారు. సమావేశంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబు, పట్టణ అధ్యక్షుడు కందుల విజయ్, ఆయా మండలాల అధ్యక్షులు పోలంపల్లి శ్రీనివాస్, బాణాల అబ్రహం, పల్లేటి లక్ష్మణ్, ఉప్పల వినోద్, సిద్దెల రాంబాబు, యలమర్తి ఉపేందర్, చింతా వినయ్, పంది వేణు, కర్ల శివ, కాశీ, విక్కీ, శ్రీకాంత్, రామారావు, రాజేశ్, రాహుల్ పాల్గొన్నారు.

### వైభవంగా కార్తీక పూజలు



మేళ్లచెర్వు శివాలయంలో ప్రత్యేకాలంకరణలో శంభులింగేశ్వరుడు



నేరేడుచర్ల శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మేళ్లచెర్వు స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు శివవిష్ణువర్దన్‌శర్మ, ధనుంజయశర్మ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.

## రాష్ట్రం ఆగం కావద్దంటే కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి

- స్వాతంత్ర్య సమరయోధుడు రావూరి పిచ్చయ్య
- బీఆర్ఎస్‌కు మద్దతుగా కోదాడలో సైకిల్ ర్యాలీ

కోదాడ, నవంబర్ 27 : 'తెలంగాణ రాష్ట్రం ఆగం కావద్దంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలె.. ఇక్కడ బిడ్డలాంటోడు మల్లయ్య ఎమ్మెల్యే కావాలె.. ప్రభుత్వం మారితే రాష్ట్రం ఆగమాగం అవుతుంది' అని సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు రావూరి పిచ్చయ్య అన్నారు. తలకు గులాబీ కండువా కట్టుకుని సైకిల్‌కు బీఆర్ఎస్ జెండాలతో కోదాడ పట్టణంలో వారం రోజులుగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం పోగానే మనకు రాష్ట్రం రావాల్సి ఉండె.. అప్పటి కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్ని ఆంధ్రాలో కలిపారన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ చావునోట్లో తలపెట్టి ప్రజలందరినీ ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చాడని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ చేతుల్లోకి పాలన వెళ్తే రాష్ట్రాన్ని బాగు చేయడం ఎవరి తరం కాదన్నారు. ప్రభుత్వాన్ని మార్చవద్దంటూ వార్డు వార్డు తిరిగి ప్రజలను కలిసి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. కోదాడలో మల్లయ్యయాదవ్‌ను ఓడించేందుకు కొంతమంది నాయకులు కుట్రలు చేస్తున్నారని, వాటిని ప్రజలు అర్థం చేసుకుని నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడిని గెలిపించాలని కోరారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతాడని, ఇక్కడ మల్లయ్యను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.



బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్ గెలవాలని కోదాడలో సైకిల్‌పై ప్రచారం చేస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు రావూరి పిచ్చయ్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

పాస్‌పోర్ట్ పోయినది

డా॥పాటు వినోద్, S/o.శ్రీనివాస్ రావు, వయస్సు:51 సం॥లు, పాస్‌పోర్టు No.A6622701 దీనితో పాటు ID కార్డు మరియు SBI, HDFC ATM కార్డులు యాదగిరిగుట్ట నుడి భువనగిరికి వెలుతుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికినవారు తెలియజేయగలరు. సంప్ర॥8790275115.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |